కుక్కల దాడిలో బాలుడికి గాయాలు

నర్సాపూర్, జూలై 15,ప్రభాతవార్త:
ఊర కుక్కల దాడిలో ఒక బాలుడికి గాయాలైన సంఘటన నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివాలయంలో వీధిలో శనివారం చోటు చేసుకుంది.ఈ మేరకు నర్సాపూర్ పట్టణానికి చెందిన సురేశ్ అనే బాలుడి పై ఊర కుక్కలు దాడి చేయగా ఆ బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి, ఈ ఊర కుక్కలు వెంబడిసు దాడి చేస్తుండగా స్థానికులు గమనించి ఊర కుక్కలను తరిమివేవారు. అయినా బాలుడికి గాయాలయ్యాయి. కుక్కల దాడిలో గాయపడ్డ సురేశ్ ను ప్రథమ చికిత్స కోసం నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రికి తరిలించారు. ఆ బాలుడు చికిత్సలు చేయించడం జరిగింది.నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఊర కుక్కల బెడద తీవ్రంగా ఉన్నందున మున్సిఫల్ అధికారులు స్పందించి ఊర కుక్కలను నియంత్రించి ఊర కుక్కల బెడద నుండి నర్సాపూర్ పట్టణ ప్రజలను కాపాడాలని వారు కోరుతున్నారు.

జలహనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

నర్సాపూర్, నర్సాపూర్ రూరల్, జూలై 15, ప్రభాతవార్త:
నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలోశనివారం పురస్కరించుకొని శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు భక్తులు భక్తి శ్రద్ధలతో నియమ నిష్ఠలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబిషేకం, పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం దాతలు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళు, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రమేష్

అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు

నిండినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలి

-అదనపు కలెక్టర్ రమేష్

మెదక్ అర్బన్, జూలై 15 ప్రభాతవార్త: ఈ ఏడాది అక్టోబర్ 1వ తేదీ నాటికి 18సంవత్సరాలు వయస్సు పూర్తయ్యే వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఆల్ పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పొలిటికల్ పార్టీలు ఓటరు నమోదుకు సహకరించాలని కోరారు. అక్టోబర్ 1వ తేదీనాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునేవారు ఓటరుగా నమోదు చేసుకుంటే 18 సంవత్సరాలు నిండిన తరువాత ఈపీఐసీ కార్డు అందజేస్తారని తెలిపారు. కొత్త ఓటర్ల నమోదుకు, అడ్రస్ మార్పులకు, స్పెల్లింగ్ మిస్టేక్‌లకు ఏఈఆర్‌వో, బీఎల్‌వో, బీఎల్ఏ అధికారులకు సహకరించాలని రాజకీయ పార్టీలను కోరారు. అన్ని పొలిటికల్ పార్టీలు బూత్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇతర రాష్ట్రాల నుండి ఉపాధికి వచ్చిన మైగ్రేటెడ్ ఓటర్ల నమోదుకు సహకరించాలన్నారు. ఒక పోలింగ్ బూత్‌కు 1400 ఓటర్ల కంటే ఎక్కువ ఉంటే మరొక పోలింగ్ బూత్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఫామ్ 6 కొత్త ఓటర్ల నమోదుకు, ఫామ్ 7 తొలగింపుకు, ఫామ్ 8 ఇంటి అడ్రస్ మార్చిన వారి వివరాల సేకరణకు సహకరించాలని తెలిపారు. అర్బన్, రూరల్ ఓటర్ల లీస్టును సపరేట్ ఓటర్ లీస్ట్ చేయమని రాజకీయ పార్టీలు కోరాయి. నర్సాపూర్, మెదక్ కౌంటింగ్ సెంటర్‌ను మెదక్ హెడ్ క్వార్టర్స్‌లో అన్ని సదుపాయాలతో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఆర్‌వో అంబదాస్ రాజేశ్వరరావు, ఎలక్షన్స్ సూపరింటెండెంట్ హర్దీప్‌సింగ్, సీహెచ్. నర్సింలు, బీఎస్పీ కోతాడి నర్సింలు, బీఎస్పీ ఎస్ రవిగౌడ్, టీడీపీ ఎండి అప్జల్, ఐఎన్‌సీ ఎండి. నయీముద్దీన్, సీపీఎం సీహెచ్ఎల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఔషధాల ఆవిష్కరణలో ఎన్ఎంఆర్ పాత్రపై చర్చ

ఔషధ తయారీపై మాట్లాడుతున్న డాక్టర్ వినోద్‌కుమార్

పటాన్‌చెరువు, జులై 15, ప్రభాతవార్త: నిర్మాణ ఆధారిత ఔషధ ఆవిష్కరణ కోసం వివిధ రకాల అణు ఆయస్కాంత ప్రతిధ్వని (ఎన్ఎంఆర్) నమూనాలను అభివృద్ధిచేసినట్టు భటిండాలోని పంజాబ్ కేంద్రీయ విశ్వ విద్యాలయం రసాయన శాస్త్ర విభాగం అధ్యాపకుడు డాక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో శనివారం ఆయన ఎన్ఎంఆర్ సాధనంగా ఔషధ తయారీపై అతిథ్య ఉపన్యాసం చేశారు. రసాయన సమ్మేళనాలను ప్రత్యక్షంగా పరిశీలించడం, జీవ అణువులను లక్ష్యంగా చేసుకోవడంతో పాటు లిగాండ్, ప్రోటీన్ ఆధారిత విధానాలను ఉపయోగించడం వంటి ఇతర పద్ధతులకంటే ఎన్ఎంఆర్ అనేక ప్రయోజనాలను అందిస్తుందని ఆయన స్పష్టీకరించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

మహంకాళి దేవస్థానం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

మహంకాళీ దేవస్థానం సభ్యులుగా ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యం

రామాయంపేట, జూలై 15, ప్రభాతవార్త: రామాయంపేట మహంకాళీ దేవస్థానం పాలక మండలి సభ్యులు శనివారం సాయంత్రం ఆలయంలో అమ్మవారి సాక్షిగా ప్రమాణస్వీకారం చేశారు. ఆలయ ట్రస్టు చైర్మన్‌తో పాటు మరో 7మందిని సభ్యులుగా నియమిస్తూ ధర్మాదాయ, దేవాదయా శాఖ అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి పేరుతో ఈ నెల12 ఉత్తర్వులు జారీ చేశారు. ధర్మాదాయ,దేవాదయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగ రావు ఎన్నికైన సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. అయితే మహంకాళీ దేవస్థానం ట్రస్ట్ చైర్మన్‌గా సరాపు పాండురంగా చారి, డైరెక్టర్లుగా టంకరి నాగమణి, బసన్నపల్లి రాజు యాదవ్,కోత్త శ్రీనివాస్ గుప్తా, చింతల రాములు పటేల్, మర్కు దత్తు సాగర్, ఎర్రం ఆంజనేయులు, ఎక్స్ ఆఫిషియో సభ్యుడిగా జాన్నోజీ నాగరాజు చారిలు ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు. ఆదివారం నాడు మహంకాళి జాతర ఉన్నందున హడావిడిగా ఒక రోజు ముందుగా పాలక మండలి సభ్యులు పదవి స్వీకారం చేపట్టారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి హజరు కాలేదు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పల్లె జితెందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాపు యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ బాధే చంద్రం, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు, కౌన్సిలర్ దేమే యాదగిరి, పార్టీనాయకులు, పురప్రముఖులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నీమ్జ్ డిప్యూటీ కలెక్టర్

జహీరాబాద్, జూలై 15, ప్రభాతవార్త: జాతీయ పారిశ్రామిక ఉత్తత్తి మండలి (నీమ్జ్) భూసేకరణ డిప్యూటీ కలెక్టర్‌గా శనివారం రాధా బాయి నియమితులయ్యారు. గతంలో రాధాబాయి మొగుడంపల్లి, న్యాల్‌కల్ మండలాల తహసీల్దార్‌గా విధులు నిర్వహించారు. నీమ్జ్ భూసేకరణ డిప్యూటీ కలెక్టర్‌గా నియమితులైన రాధాబాయి శనివారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో గల భూసేకరణ కార్యాలయంలో డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన రాధా బాయి మర్యాద పూర్వకంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావును కలుసుకుని పూలబోకేను అందించారు.

ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసిన నీమ్జ్ భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ రాధాబాయి

శ్రీ విద్యాధరి క్షేత్రంలో సప్తమ వార్షిక విద్వత్సమ్మేళనం

-జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన జెడ్‌పి చైర్‌పర్సన్ రోజాశర్మ

విద్వత్సభ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న రోజాశర్మ

వర్గల్, జూలై 15 (ప్రభాతవార్త):
ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో శనివారం రాష్ట్ర స్థాయి విద్వత్సభ సమ్మేళనంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా వేద పండితులు, బ్రాహ్మణుల సంక్షేమం కోసం అద్భుత కార్యక్రమాలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. సమాజ శ్రేయస్సు కోసం నిర్వహించే విద్వత్సభ ప్రత్యక్షంగా ప్రోత్సహించడం మన అదృష్టమని తెలిపారు. రాష్ట్రంలోని పండితులందరి సంపూర్ణ సహకారంతో ఈ విద్వత్సభ గత ఏడు సంవత్సరాలుగా ప్రజలకు, ప్రభుత్వానికి ఒక వారధి లాగా కృషి చేస్తుందని సభాధ్యక్షులు, వర్గల్ క్షేత్ర వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి వేద పండితుల హర్షధ్వానాల ప్రకటించారు. ప్రస్తుత సమాజంలో కొందరు పండితులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నట్లు ప్రత్యేక అతిథిగా విచ్చేసిన శ్రీ బగళాముఖి క్షేత్ర వ్యవస్థాపకులు శ్రీ శాస్త్రుల వెంకటేశ్వరశర్మ పేర్కొన్నారు. శ్రీ సంతాన మల్లికార్జున స్వామి క్షేత్ర వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ డాక్టర్ చెప్పెల హరినాథశర్మ మాట్లాడుతూ శాస్త్ర ప్రమాణం లేకుండా ప్రకటన ఎవ్వరూ చేయకూడదని సభాముఖంగా హితవు పలికారు. తెలంగాణ విద్వత్సభ కృషి అభినందనీయమని అన్నారు. బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి గాడిచర్ల నాగేశ్వర్‌రావు సిద్ధాంతి మాట్లాడుతూ తెలంగాణ విద్వత్సభను ఇతర రాష్ట్రాల పండితులు ఆదర్శంగా తీసుకోవడం గర్వకారణమని అన్నారు. తెలంగాణ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వెన్నంపల్లి జగన్మోహనశర్మ సిద్ధాంతి మాట్లాడుతూ పండుగ, పర్వదినాల నిర్ణయం విషయంలో సిద్ధాంతులందరూ ఒక వేదికపైకి రావడం శుభ పరిణామమని పేర్కొన్నారు. ఏడు సంవత్సరాలలో తెలంగాణ విద్వత్సభ ఏడు విజయాలు సాధించిందని, భేద దృష్టి లేకపోవడం ఫలితంగా శాశ్వతంగా కొనసాగుతుందని, ఇందులో అందరి కృషి ఉందని విద్వత్సభ ప్రధాన కార్యదర్శి శ్రీ దివ్యజ్ఞాన సిద్ధాంతి తన నివేదికలో పేర్కొన్నారు. ఈ సభలో పాల్గొన్న వారందరికీ విద్వత్సభ కోశాధికారి వెంకటరమణశర్మ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన వేద పండితులు, సిద్ధాంతులు గంటి నరేష్‌శర్మ, కొడకండ్ల రాధాకృష్ణశర్మ, దేశపతి శ్రీనివాసశర్మ, గుడి సోమనాథశర్మ, జోషి ప్రశాంతశర్మ, కమలాకరశర్మ, యతీంద్ర ప్రవణాచార్య సిద్ధాంతి, నరేష్ కులకర్ణి, త్రిగుళ్ళ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పత్తి పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్

రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి

-జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్

మర్కుక్, జులై 15 (ప్రభాతవార్త): వ్యవసాయాధికారుల సూచనల ప్రకారం రైతులు సాగు చేసినట్లయితే అధిక దిగుబడులు పొందవచ్చని జిల్లా వ్యవసాయాధికారి కె.శివప్రసాద్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఎర్రవల్లి, నర్సన్నపేట గ్రామాల్లో రైతులు వెద సాగు పద్ధతిలో సాగుచేసిన వరి పొలాలను, అధికసాంద్రత పద్ధతిలో సాగుచేసిన పత్తి పంటలను, ఆయిల్‌ఫామ్ తోటలను జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ మండల వ్యవసాయాధికారి టి.నాగేందర్‌రెడ్డితోకలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వర్షాకాలంలో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేసిన రైతులకు మంచి దిగుబడులు వచ్చాయని తెలిపారు. అలాగే ఈ వర్షాకాలంలో వరి వెద సాగు ద్వారా నాటువేయడం, కలుపుతీసే ఖర్చులు తగ్గించుకోవచ్చన్నారు. సంప్రదాయ నూనె గింజల కన్నా ఆయిల్‌ఫామ్ పంట నూనె దిగుబడి 4 నుండి 5 రెట్లు అధికంగా ఉంటుందన్నారు. మొక్కలు నాటిన తరువాత 4 సంవత్సరాల నుండి కాపు మొదలై 30 సంవత్సరాల వరకు నిరంతర దిగుబడి వస్తుందని దీని ద్వారా మంచి ఆదాయం పొందవచ్చన్నారు. ఆయిల్‌ఫామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి సర్పంచ్ భాగ్య భిక్షపతి, వ్యవసాయ విస్తరణాధికారులు విష్ణువర్ధన్, రజినికాంత్, రైతులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలి

-గడా అధికారి ముత్యంరెడ్డి

గజ్వేల్, జూలై 15 (ప్రభాతవార్త):
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో అసంపూర్తిగా ఉన్న పనులన్నీ త్వరగా పూర్తి చేయాలని గడా అధికారి ముత్యం రెడ్డి పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని రాజీవ్‌పార్కు, డంపింగ్ యార్డు, ప్రజ్ఞాపూర్‌లోని అండర్ డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్మన్ రాజమౌళి తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న పనులన్నీ వారం రోజుల్లో పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.విద్యాధర్, వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు పంబాల అర్చన శివకుమార్, మర్కంటి వరలక్ష్మి కనకయ్య, ఇంజనీరింగ్‌లు కిష్టన్న, మేనేజర్ బాలకృష్ణ, సూపర్వైజర్లు, సిబ్బంది ఉన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ

ఓటు హక్కు కలిగి ఉండాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నర్సాపూర్, జూలై 15.ప్రభాతవార్త: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని ఓటు హక్కు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సూచించారు. శనివారం నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ఓటు హక్కు వినియోగం పై, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఈ సిఐ ఆదేశాల ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరుఓటు హక్కు కలిగి ఉండాలన్నారు.పజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమైనదని అన్నారు. ఓటు హక్కుగా నమోదు చేసుకోని ఓటు హక్కును పొందాలన్నారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినపినియోగించుకోవాలని ఆయన ఊచించారు.ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన ఓటర్ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు సెల్‌ఫోన్‌లో ఓటరు హెల్ప్ లైన్ యాప్ డౌన్ లోడ్ చేసుకొని తద్వారా తమ ఓటును నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.ఈ సిఐ వెబ్ ద్వార ఓటు ను నమోదు చేసుకున్న వారికి ఒక నెలలో ఈపి ఐసి కార్డు వస్తుందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం సంచార వాహానాలతో అన్ని నియోజకవర్గాల్లో ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, వివిప్యాడ్ ల ప్రదర్శన రహస్య ఓటింగ్ సరళి పైవిధ్యార్థులకు డెమో చేసి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీఓ శ్రీనివాసులు, స్వీప్ మోడల్ రాజిరెడ్డి, తహాశీల్దార్ ఆంజనేయులు, మున్సిఫల్ కమీషనర్ వెంకట్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పదవరోజుకు చేరిన పంచాయతీ కార్మికుల సమ్మె

హత్నూర జూలై 15, ప్రభాతవార్త: తమ సమస్యలు పరిష్కారించాలంటూ గ్రామపంచాయతీ పారిశుద్య కార్మికులు,బిల్‌కలెక్టర్లు,కారోబార్లు సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె శనివారం పదవరోజుకు చేరింది. హత్నూరలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో చేపట్టిన సమ్మేలో మండలంలోని వివిధ గ్రామలకు చెందిన గ్రామపంచాయతీ కార్మికులు,బిల్‌కలెక్టర్లు,కారోబార్లు పాల్గొన్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హమీలను ఆమలు చేయడంతో పాటు తమ పంథం ఇచ్చిన డిమాండ్లను పరిష్కారించాలని వారు కోరారు.

ప్రతి ఇంటికి అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు

మెదక్ ఎంపి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి

మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక, జూలై 15, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రం రాకముందు ప్రతి గ్రామంలో అనేక కష్టాలు ఉండేవి తెలంగాణ రాష్ట్రం వచ్చాక సిఎం కేసిఆర్ పాలనలో ప్రతి ఇంటికి త్రాగు నీరు, సాగు నీరు, ఇంటింటికి ఎదో ఒక సంక్షేమ పథకం అందుతుందని మెదక్ ఎంపి, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో అంబెద్కర్ విగ్రహానికి పూల మాల వేసి రెడ్డి సంఘం భవనం, ఎస్‌సి కమ్యూనిటి హాల్, కుమ్మరి సంఘం, వెలుగు మహిళ భవనం, బుడిగె జంగాల సంఘం, మర్రికుంటలో మున్నురు కాపు సంఘం భవనాలకు నిధులు మంజూరి చేసి భూమి పూజ చేశారు. గ్రామానికి ఇన్ని నిధులు మంజూరి చేసిన బిఆర్ఎస్‌కి వచ్చె ఎన్నికల్లో అధిక మెజార్టీ ఇచ్చి గెలిపించే బాధ్యత మదే నని తిమ్మాపూర్ గ్రామ ప్రజలు తెలిపారు. అలాగే పెద్దగుండావెళ్ళి గ్రామం పర్యాటించి గ్రామ ప్రజల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకముందు తెలంగాణ ప్రజల బ్రతుకులు ఆగంగా ఉండేవి అని, తెలంగాణ రాష్ట్రం వచ్చాకే సిఎం కేసిఆర్ పాలనలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీరు, ప్రతి ఒకరాకు కాశేశ్వరం ప్రాజేక్ట్ ద్వారా సాగు నీరు, రైతు బంధు, రైతు భీమా, ఆసార ఫించన్, వికాలంగులకు, వితంతువులకు ఫించన్, 24 గంటల పాటు విద్యుత్ ఇలా చెప్పుకుంటు పోతే ప్రతి ఇంటికి ఎదో ఒక సంక్షేమ పథకం పొందుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారన్నారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు మేము చేస్తే ఫోటోలకు ఫోజులు ఎమ్మెల్యే రఘునంధన్ రావు ఇస్తున్నారని ఆరోపించారు.

ప్రజల కోసం పని చేసిది బిఆర్ఎస్ పార్టీ అయితే ఓట్ల కోసం పదవుల కోసం బిజెపి పనిచేస్తుందన్నారు. పోయిన నాలుగు ఐదు సంవత్సరాల క్రితం చేసిన అభివృద్ధి పనులను కూడా నేను వచ్చాకే పనులు అవుతున్నాయి, నేనే చేపించిన అంటూ ఫోటోకు ఫోజులు ఇచ్చుడు మట్టుకే తప్ప గెలిచిన నాటి నుండి ఏ ఒక్క అభివృద్ధి పని చేసింది లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరో సారి బిఆర్ఎస్‌దే అధికారమని ధీమా వ్యక్త చేశారు. దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తుంది ఎవరో మాయా మాటాలు మాట్లడుతుంది ఏవరో ప్రజలు గమనిస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తీగాల మంజుల బాల్‌నర్సగౌడ్, జడ్పిటిసి కడతాల రవింధర్ రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం, ఎంపిటిసి రామవరం మాధవి, పద్మనాభూని పల్లి సర్పంచ్ కండ్లకొయ్య పర్వరాములు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పండారి రాజలక్ష్మన్ రావు, రాష్ట్ర యువజన నాయకుడు తీపి మహేంష్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ పెద్దొల బాబు, ఎపిఎం డాకయ్య, బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు బానాల శ్రీనివాస్, నాయకులు కొత్త కిషన్‌రెడ్డి, చింతల కృష్ణ, దమ్మ గౌని ప్రశాంత్ గౌడ్, చింతల రాజలింగం, పస్తం రవి కుమార్, పోషేట్టి, సత్తయ్య, వారనాసి మదనయ్య, కృష్ణ, సర్వాతం, నర్సయ్య, కయకయ్య, నాయకులు పాల్గొన్నారు.


కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానిస్తున్న మంత్రి హరీష్‌రావు

అభివృద్ధిలో తెలంగాణ దేశానికే అదర్శం

మంత్రి హరీష్‌రావు

సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :
నాటి సమైక్య పాలనలో తెలంగాణ దుర్భిక్షంగా ఉండేదని..నేడు సిఎం కెసిఆర్ నేతృత్వంలో స్వపరిపాలనలో సుభిక్షంగా అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే అదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మెదక్, సంగారెడ్డి నియోజవర్గాలకు చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అయా పార్టీలకు రాజీనామా చేసి జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే హ్యాండ్లుమ్యూ కార్పోరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్‌ల అధ్వర్యంలో శనివారం మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి మంత్రి హరీష్‌రావు గులాబీ కుండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు.అనంతరం అయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ సర్కారు ముందుకు సాగుతుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. రూ.2 వందలు ఉన్న పెన్షన్ రూ. 2 వేలు వికలాంగుల పెన్షన్ రూ. 3 వేల నుంచి రూ. 4 వేలు చెల్లించడం జరుగుతుందన్నారు. కెసిఆర్ కిట్టు, న్యూట్రిషన్ కిట్టు అందించడం జరుగుతుందన్నారు. రామాయంపేట అభివృద్ధికి త్వరలోనే రూ.20 కోట్ల నిధులు మంజూరు చేసి దశల వారిగా అభివృద్ధి చేస్తామన్నారు. మెదక్ ఎమ్మెల్యే పద్మారెడ్డి, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తదితరులు మాట్లాడారు. కాగా రామాయంపేటకు చెందిన ఇద్దరు కౌన్సిలర్లు సుందర్‌సింగ్ బిజెపి, ఒద్దే స్వామి నేతృత్వంలో, కొండాపూర్ మండలం గిర్మాపూర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు బిఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జయరాములు, కృష్ణ, అంజనేయులు, లక్ష్మయ్య, శ్రీనివాస్‌గౌడ్, మన్నే మల్లేశం, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట పట్టణాభివృద్ధికి రూ. 20 కోట్లు మంజూరు

బిజెపి కౌన్సిలర్ సుందర్‌సింగ్‌కు పార్టీ కండువా కప్పుతున్న హరిష్‌రావు

రామాయంపేట, జూలై 15, ప్రభాతవార్త: రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి 20 కోట్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి హరిష్‌రావు తెలిపారు. శనివారం రామాయంపేట మున్సిపాలిటీ బిజెపి కౌన్సిలర్ సుందర్ సింగ్‌తో పాటు ఆ పార్టీ కార్యకర్తలు అలాగే కాంగ్రెస్ పార్టీకి చెందిన 300 మంది హరిష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఖండువా కప్పుకున్నారు. రామాయంపేట నుండి వీరందరూ రెండు డిసీఎంలలో సిద్దిపేటకు వెళ్లారు. అక్కడ జిల్లా ఇంచార్జీ మంత్రి హరిష్‌రావు వీరందరిని ఉద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. మంజూరు చేసిన 20 కోట్ల రుపాయాలతో రామాయంపేట పట్టణంలో రోడ్లు,మురికి కాల్వల నిర్మాణాలు వెంటనే చేపట్టాలని ఆదేశించారు.సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషిచేస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి తన గెలుపుకు కృషి చేయా

అత్యాధునిక వైద్య పరికరాలతో అన్నిరకాల రోగాలకు చికిత్సలు

ర్యాలీ నిర్వహిస్తున్న డాక్టర్లు

సికింద్రాబాద్, జూలై 15 ప్రభాతవార్త : గాంధీఆస్పత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలతో అన్నిరకాల రోగాలకు చికిత్సలు అందిస్తున్నట్లు గాంధీఆస్పత్రి వైద్యులు తెలిపారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ సర్జరీ డే సందర్భంగా గాంధీ మెడికల్ కాలేజీ నుండి గాంధీఆస్పత్రి వరకు ప్లాస్టిక్ సర్జరీ విభాగానికి చెందిన డాక్టర్లు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రోగులకు ప్లాస్టిక్ సర్జరీ గురించి అవగాహన కల్పించారు. ఒకప్పటి కాకుండా ఇప్పుడు ప్లాస్టిక్ సర్జరీ కోసం అధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. చాలా రకాల చర్మ సమస్యలను తేలిగ్గా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. రోగుల ప్రభుత్వ అస్పత్రని, చికిత్స ఎలా ఉంటుందోనని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

బోనాలకు నిధుల పంపిణీ

చెక్కులను పంపిణీ చేస్తున్న ప్రభుత్వవిప్ గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, జులై 15, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వ దినం సందర్భంగా బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకునేందుకు వీలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో మంజూరు చేసిన 90 దేవాలయాలకు గాను మంజూరైన ఇరవై ఐదు లక్షల ఎనభై వేల రూపాయల నిధులను శనివారం ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ తన కార్యాలయంలో పంపిణీ చేశారు. చెక్కుల రూపేణ దేవాలయాల కమిటీ ప్రతినిధులకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, రఘునాథ్‌రెడ్డి, గౌతమ్‌గౌడ్, ఎ.శ్రీనివాస్‌యాదవ్, చంద్రకాంత్‌రావు, యాదగిరిగౌడ్, ప్రసాద్, హరినాథ్, రఘునాథ్, బాలరాజు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

లింగాని ప్రసన్న

అడ్డగుట్ట బి-సెక్షన్‌లో రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్న తదితరులు

అడ్డగుట్ట,జూలై 15 ప్రభాతవార్త: నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. అడ్డగుట్ట సి-సెక్షన్‌లో కొనగుతున్న సీసీరోడ్డు పనులను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రసన్న మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సహాయ సహకారాలతో అడ్డగుట్ట డివిజన్‌ను ప్రగతి పథంలో తీసుకెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నక్క మధు, వై.సత్యయ్య గౌడ్, వసంత, మహ్మద్, నరేశ్, మల్లేశ్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

కోకాపేట్‌లో బోనాలకు ఆలయాల ముస్తాబు

కోకాపేట్‌లోని పోచమ్మ ఆలయం వద్ద బోనాల ఏర్పాట్లు చేస్తున్న కౌన్సిలర్లు శివారెడ్డి, విజయ్‌బాబు, దుర్గేష్ యాదవ్‌లు.

నార్సింగి, జూలై 15 ప్రభాతవార్త : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్‌లో స్థానిక కౌన్సిలర్లు శివారెడ్డి, విజయ్‌బాబు, దుర్గేష్ యాదవ్‌లు బోనాల ఏర్పాట్లు చేశారు. బోనాల వేడుకలను పురస్కరించుకొని గ్రామంలోని పోచమ్మ ఆలయంను అందంగా ముస్తాబు చేశారు. రంగు రంగుల విద్యుత్ దీపాలతో, రకర కాల పూలతో అమ్మవారి ఆలయంను అలంకరించారు. భక్తుల కోసం నీటి వసతిని కల్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ బోనాల వేడుకలు నిర్వహించుకోవడం వలన వర్షాకాలంలో వచ్చే అంటు వ్యాధులు దూరం అవుతాయని తెలిపారు. బోనాలకు వాడే మట్టికుండ, వేపాకులు, పసుపు, కుంకుమలు ఇలా అన్ని వైరస్‌లు, బ్యాక్టీరియాలను అంతమొందించే గుణంను కలిగి ఉంటాయని తెలిపారు. మన పూర్వీకులు మన పండగలన్నింటిలో ఓ ఆరోగ్య రహస్యంను ఇమడ్చి సంస్కృతిలో భాగం చేశారన్నారు. చిన్నా, పెద్ద, ఆడ,మగా అందరూ బోనాల వేడుకల్లో పాల్గొని అమ్మవారికి ముడుపులు చెల్లించుకోవాలని సూచించారు.

వైభవంగా బోనాలు

యూసుఫ్‌గూడ, జూలై 15, ప్రభాతవార్త : మధురా నగర్ లోని శ్రీనిధి విశ్వభారతి హైస్కూల్‌లో బోనాల వేడుకలను అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఈవేడుకల్లో విద్యార్థులు పోతురాజుల వేశాధారణ అమ్మ వారికి బోనం సమర్పించుట, ప్రత్యేక ఆదర్శనగా నిలిచింది. ఈవేడుకల్లో విద్యార్థులందరూ ఎంతో సాంప్రదాయంగా దుస్తులు ధరించి ముస్తాబయ్యారు. వారి నృత్యాలతో అందరిని ఆకట్టుకున్నారు. ఈవేడుకల్లో ముఖ్య అతిథులుగా శ్రీనిధి గ్రూప్ ఆఫ్ డైరెక్టర్ కొల్లి లక్ష్మణ్ రావు, ప్రిన్సిపల్ గీత, వైస్ ప్రిన్సిపల్ విమల, రాజేశ్వరి, కోఆర్డినేటర్ సాయిరా ములు, పాల్గొన్నారు. వీరితో పాటు పాఠశాల ఇన్‌చార్జ్ అనితా రావత్, పూర్ణిమ, రాధిక, భవాని, సుమ, కల్పన, సీమ, హైమావతి, స్వాతి, కృష్ణవేణి, రమ్య, సుశీల, దీప్తి, జ్యోతి, మాదవి, తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట డివిజన్‌లో రోడ్డు పనులకు శంఖుస్థాపన

ఓల్డ్ పాటిగడ్డలో విడిసిసి రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేస్తున్న మంత్రి తలసాని

బేగంపేట జులై 15,ప్రభాత వార్త : బేగంపేట డివిజన్ పరిధిలోని పాటిగడ్డ, ఎయిర్‌లైన్స్ కాలనీలలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేసారు. ఓల్డ్ పాటిగడ్డలో రూ 12.40 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న విడిసిసి రోడ్డు నిర్మాణ పనులు, ఎయిర్ లైన్స్ కాలనీలో 14లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న ఫుట్‌ఫాత్ నిర్మాణ పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ,వాటర్‌లైన్ పనులను పూర్తి చేసిన అనంతరం రోడ్డు నిర్మాణ పరనులను చేపడతారని,చెప్పారు.అదే విధంగా ఎయిర్ లైన్స్ కాలనీలో సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే కాలనీ వాసులతో సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ రవికిరణ్,కార్పోరేటర్ టి.మహేశ్వరి,మాజీ కార్పోరేటర్ ఉప్పల తరుణి నాయి.డిసీ ముకుందరెడ్డి,వాటర్‌వర్క్స్ సీజీఎమ్ ప్రభు,ఈఈ సుదర్శన్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ కృష్టోఫర్,స్ట్రీట్ లైట్స్ డీఈ ప్రసన్న,ఏఈ భరత్,ఎలక్ట్రికల్ డీఈ సుధీర్,డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,శేఖర్,డి.వి.నరేందర్‌రావు, శ్రీహరి,అఖిల్,అరిఫ్.పాటిగడ్డ గిరి,సి.సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు కాపాడిన ఫైర్ అధికారికి శౌర్యపథకం

శౌర్యపతకం పొందిన సికింద్రాబాద్ ఫైర్ ఆఫీసర్ మోహన్ రావు

బేగంపేట జులై 15,ప్రభాతవార్త : సికింద్రాబాద్ అగ్ని మాపక కేంద్రం ఫైర్ ఆఫీసర్ డి.మోహన్ రావుకు శౌర్య పతకం లభించింది.ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్ర వారం ప్రకటించిన జాబితాలో మోహన్ రావుకు శౌర్యపతకం లభించింది.కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన జానాబాయి, నాగేంద్రరావుల రెండవ సంతానమైన మోహన్‌రావు 1973ఆగస్టు 15వ తేదీన జన్మించారు.ఉన్నత విద్యను ఆయన కామారెడ్డి లో పూర్తి చేసి ఉస్మానియా యూని వర్శిటీలో ఎంఏ చేసారు.1999వ సంవత్సరంలో జైళ్ల శాఖలో చేరిన ఆయన రాజమండ్రి,హైదరాబాద్ సెంట్రల్ జైళ్లలో విధులు నిర్వహించారు.2010సంవత్సరంలో ఫైర్ సర్వీసెస్ లో చేరిన మోహన్ రావవెఉ 2018 వ సంవత్సరం నుంచి సికింద్రాబాద్ ఫైర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ గా విధులు నిర్వహిసఉన్నారు.సికింద్రాబాద్ లో గతంలో జరి గిన పలు అగ్నిప్రమాదాలలో ఆయన పలువురి ప్రాణాలు కాపాడి అందరి ప్రశంసలు అందు కున్నారు. రూబీ హోటల్‌లో జరిగిన ప్రమాదంలో 10మంది,డెక్కన్ మాల్ లో 4,స్వప్న లోక్ కాంప్లెక్సులో 26మంది ప్రాణాలు కాపాడటంలో మోహన్ రావు కీలక పాత్ర పోషించారు.అలాగే గతంలో నానక్ రామ్ గూడాలో భవనం కూలిపోగా తల్లి కుమారుడిని రక్షించడంతో అప్పటి కలెక్టర్,మేయర్‌ల నుంచి ప్రశంసలు అందుకున్నారు.ఇటీవల కాలంలో సికింద్రాబాద్ లోని తాజ్ మహాల్ హోటల్ కిచెన్ లో మంటలు అంటుకున్న సమాచారం అందుకున్న మోహన్ రావు వెంటనే అక్కడకు వెళ్లి సకాలంలో మంటలు ఆర్పివేయడం తో పెద్ద ప్రమాదం తప్పింది.ఈ అవార్డు రావడం పట్ల మోహన్ రావు ఎంతో సంతోషం వ్యక్తం చేసారు.ప్రజల ప్రాణాలు,ఆస్తులు కాపాడటంలో మరింత అంకిత భావంతో పనిచేసేందుకు కృషి చేస్తానని మోహన్ రావు అన్నారు.

జీవితంలో జరిగే దశలు విద్యార్థుల జీవితాల్లో జ్ఞానాన్ని పెంపోందిస్తాయి: పి.వి.రమణకుమార్

చిక్కడపల్లి, జూలై 15 ప్రభాతవార్త: జీవితంలోని వివిధ దశల ప్రాముఖ్యతను, ప్రతి ఒక్కరి జీవితంలో జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని ప్రముఖ విద్యావేత్త,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి పి.వి.రమణకుమార్ అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఇన్సిటిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ టెక్నాలజీకి చెందిన ఎంబిఏ-2021-2023 బ్యాచ్‌కు విద్యోలు సభ ఫ్కాకల్టీ కోఆర్డినేటర్ కె.సునంద ఆధ్వర్యంలో 'సయోనారా' పేరుతో కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో అన్ని కళాశాలల సిబ్బంది, విద్యార్థులు, అకాడమిక్, అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్‌లతో పాటు ఎంబిఏ, లా కళాశాల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్, డిగ్రీ, జూనియర్ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు. మేనేజ్‌మెంట్ విద్యార్థులకు విలువైన ఇన్‌పుట్‌లను అందించి, వారి భవిష్యత్తుకు ఉపయోగపడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన పాటలు, నృత్యాలు, ఆటపాటలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

కిడ్నాప్ అంతా నాటకం

ఫోన్ స్విచ్ ఆఫ్‌తో కుటుంబ సభ్యులలో ఆందోళన

కిడ్నాప్ కాదని బలమైన ఆధారాలు సేకరించిన పోలీసులు

అల్వాల్, జూలై 15 ప్రభాతవార్త: జనగాంకు చెందిన రియల్టర్ బిజెపి నేత తిరుపతి రెడ్డిది కిడ్నాప్ కాదనే విషయం తేలింది. రియల్ దందాలో ఉన్న ఒత్తిడిలు నేపథ్యంలో స్వయం గానే అల్వాల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆటో ఎక్కి ఘటకేసర్‌కు వెళ్ళాడు. సీసీ ఫుటేజీలు ఫోన్ కాల్స్ ఆధారాలుతో పక్కా సమాచారాన్ని అల్వాల్ పోలీసు సేకరిం చారు. అల్వాల్‌లోని భూ వివాదంతో పాటుగా పాత కేసులకు సంబంధించిన వాటి విషయంలో ఆయన ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. గురువారం అల్వాల్ తహసీల్దార్ కార్యాలయం నుంచి ఆటోలో ఘటకేసర్‌కు తిరుపతి రెడ్డి చేరుకున్నారు. అక్కడ ఉన్న జ్యూస్ సెంటర్ నిర్వాహకుడి ఫోన్ ద్వారా స్నేహితుడైన క్రిష్ణకు ఫోన్ చేశాడు. క్రిష్ణ కారులో తిరుపతి రెడ్డిని నార్కెట్‌పల్లిలో వదిలినట్లు పోలీసు విచారణలో తేలింది. ఇక్కడ వింత ఏమిటంటే శుక్రవారం బందువులు అల్వాల్ పోలీసు స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగా రు. రోడ్డుపై భైఠాయించిన వారిలో తిరుపతి రెడ్డిని నార్కెట్‌పల్లిలో దించిన క్రిష్ణ కూడా ఉండడం విశేషం. కుటుంబ సభ్యులుతో కలిసి తిరుపతి రెడ్డి సానుభూతి కోసం నాటకం అడుతున్నాడా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని వివిధ ప్రాంతాలులో సంచరించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందనేది మిలియన్ డాలర్ ప్రశ్నగా ఉంది. అల్వాల్‌లోని భూ వివాదానికి సంబంధించిన దానిలో ఆయన బెదిరింపులను ఎదుర్కొంటున్నారని సోదరుడు కరుణాకర్ రెడ్డి పేర్కొంటున్నారు. ఆరు నెలలుగా మామిడి జనార్ధన్ రెడ్డితో వివాదం ఉందన్నారు. రాజకీయ పలుకుబడితో తమ భూమిని ఆక్రమించ డాడని వివరించారు. ఇదే విషయంలో తన సోదరుడికి బెదిరింపులు ఎక్కువయ్యాయని తెలిపారు.

క్రీడాకారులను అన్ని విధాల కెసిఆర్ ప్రోత్సహిస్తున్నారు

శాసన సభ్యులు మాగంటి గోపినాథ్

ఎమ్‌జిఎన్ ప్లేగ్రౌండ్‌లో నాకౌట్ క్రికెట్ టోర్నమెంట్ జట్లకు క్రికెట్ కిట్లను అందజేస్తున్న శాసన సభ్యులు మాగంటి గోపినాథ్

యూసుఫ్‌గూడ, జూలై 15, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో క్రీడాకారులను అన్ని విధాల రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రోత్సహిస్తున్నారని బిఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటి గోపినాథ్ అన్నారు. శని వారం రహ్మత్‌నగర్ ఎమ్‌జి ఎన్ ప్లేగ్రౌండ్‌లో జూబ్లిహిల్స్ నియోజకవర్గం నాకౌట్ క్రికెట్ టోర్నమెంటు జట్లకు కిట్ల ను పంపిణీ చేశారు. ఈనెల 20 నుంచి టోర్నమెంటు ప్రారంభ మవుతుందని 23వతేదీన ఫైనల్స్ జరుగుతాయని ఏడు డివిజన్‌లకుగాను 14టీమ్‌లు పాల్గొంటాయని అన్నారు. ఈటోర్నమెంటులో వివిధ బస్తీల నుంచి, డివిజన్‌ల నుంచి , నియోజకవర్గం నుంచి టీమ్‌లు పాల్గొంటాయని తెలిపారు. ఇందుకు గాను లాటరీ పద్ధతిలో టోకెన్లు తీసి జట్లకు కేటాయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోని రహ్మత్‌నగర్ లో 9ఎకరాల స్థలంలో ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేయడం జరిగిందని గతంలో కూడా ఇక్కడే నాకౌట్ క్రికెట్ టోర్నమెంటు నిర్వహించామని తెలిపారు. ఈస్థలానికి ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలో తొందలోనే ఇండోర్ స్టేడియం నిర్మించేందుకు మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్ళామని తెలిపారు. ఈసందర్భంగా క్రికెట్ జట్లకు టీషర్ట్స్‌ను అంద జేశారు. ఈకార్యక్రమంలో కార్పోరేటర్‌లు సిఎన్‌రెడ్డి, రాజ్‌కుమా ర్ పటేల్, దేదిప్యరావు, డివిజన్ అధ్యక్షులు డి.సంజీవ, ప్రదీప్, సంతోష్ ముదిరాజ్, విజయ్‌సింహ, షరీఫ్, సిరా జ్, నజీర్, జాఫర్‌హుస్సేన్, శ్యామ్‌రావు ముదిరాజు, పవన్ ముదిరాజ్, బషీర్ పాల్గొన్నారు.

మహాత్మానగర్ శ్రీనల్లపోచమ్మ దేవాలయం కమిటి రద్దు

యూసుఫ్‌గూడ, జూలై 15, ప్రభాతవార్త : రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలోని ఎస్‌పిఆర్‌హిల్స్ మహాత్మానగర్ శ్రీనల్లపోచమ్మ దేవాలయం కమిటిని రద్దుచేశారు. ఈసందర్భంగా ఆలయంలో జరిగిన సమావేశంలో బస్తీ అధ్యక్షులు ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో బస్తీ కమిటిని ఎన్నుకోవడానికి నోటీసులు ఏర్పాటు చేయడం జరిగిందని నూతన కమిటీని బోనాల ఉత్సవాల తర్వాత ఈనెల 18వతేదీని బస్తీవాసులు సమక్షంలో ఎన్నుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బాలనిరంజన్, పూలపల్లి వెంకటేష్, కిరణ్, శంకర్, కురుమయ్య, సుగుణ, పద్మ, మహేష్, పాల్గొన్నారు.

నేడే బోనాల జాతర.. ముస్తాబైన కట్టమైసమ్మ మహాలక్ష్మి ఆలయం

విద్యుద్దీపాలతో అలంకరించిన శ్రీకట్టమైసమ్మ మహాలక్ష్మి దేవాలయం (ఇన్‌సెట్‌లో) శ్రీకట్టమైసమ్మ మహాలక్ష్మి అమ్మవారు

బేగంపేట జులై 15,ప్రభాతవార్త : ఆషాడ మాసం చివరి ఆదివారం రోజున నిర్వహించే బోనాల జాతరకు బేగంపేట ప్రధాన రోడ్డులోని శ్రీకట్టమైసమ్మ మహాలక్ష్మి అమ్మ వారి ఆలయం సుందరంగా ముస్తాబైంది.అమ్మ వారి ఆల యంతో పాటు బేగంపేటలోని వివిధ అమ్మ వారి ఆలయాలు ముస్తాబయ్యాయి.పాటిగడ్డ కాలనీ లోని బంగారు మహేశ్వరి ఆలయం కమిటీ అధ్యక్షులు వివిఎస్ గిరి ,ప్రధాన కార్యదర్శి నాగరాణి,ఎన్‌బిటి నగర్ ముత్యాలమ్మ ఆలయం, తదితర ఆలయాలు ముస్తాబయ్యా యి. శ్రీకట్టమైసమ్మ ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు సందర్శించుకోనున్న దృష్ట్యా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఫౌండర్ ఛైర్మన్ చెక్కల సుభాష్ ముదిరాజ్ పటిష్టమైన ఏర్పాట్లు చేసారు. డివిజన్ పరిధిలోని ఆయా దేవాలయ కమిటీల ప్రతినిధులు దేవాదాయ శాఖ అధికారులు పటిష్ట మైన ఏర్పాట్లు చేసారు. ఆల యాల ముందు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసారు.బోనాల నేపథ్యంలో ఆలయాలను ఇప్పటికే వివిధ రకాలైన రంగురం గుల పూలతో విద్యుద్దీపాలతో అందంగా ముస్తా బు చేసారు.బేగంపేట డివిజన్ పరిధిలో మొత్తం 37ఆలయాల్లో బోనాల ఉత్సవాలు నిర్వహిం చేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసారు.

అమ్మ వారు భక్తులకు చల్లగా కాచి కాపాడుతారన్న నమ్మకం: ఫౌండర్ ఛైర్మన్ చెక్కల సుభాష్ ముదిరాజ్

బేగంపేట శ్రీకట్టమైసమ్మ మహా లక్ష్మి అమ్మ వారు ప్రజలను చల్లగా కాచి కాపాడుతారనే నమ్మకం భక్తుల్లో ఉంది.అమ్మను నమ్ముకుంటే ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా తమను రక్షిస్తుందని, వారు విశ్వసిస్తారన్నారు.దీనికి తోడు ప్రతి శుక్రవారం కుంకుమపూజ తదితర పూజలు నిర్వహిస్తుండటంతో అమ్మ వారి ఆలయానికి ప్రతి శుక్ర,ఆది వారాల్లో జంటనగరాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు అమ్మ వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారని ఆయన తెలిపారు.

కేబిఆర్ పార్కు చుట్టూ సీసీ కెమెరాలు

హైదరాబాద్,జులై 15 ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ ప్రధాన కూడళ్లతోపాటు కేబిఆర్ పార్కు చుట్టూ 240 సీసీ కెమెరాలతో నెట్ వర్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వెస్ట్‌జోన్ పోలీసులు శనివారం ప్రకటించారు. రూ.1.40 కోట్లతో భద్రత పర్యవేక్షణను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సీసీ టీవీ ప్రాజెక్టును నగర పోలీస్ కమిషనర్ సీవి ఆనంద్ ప్రారంభించారు. వెస్ట్‌జోన్ పోలీసులు, స్థానిక ప్రజాప్రతినిధులు సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపారు. మొత్తం 264 కెమెరాలలో దాదాపు 150 కేబీఆర్ పార్కు చుట్టూ ఏర్పాటు చేశారు. మిగిలిన వాటిని రోడ్ నెం.36, నెం.45, జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు ప్రాంతాల్లో అమర్చినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ సివి ఆనంద్ మాట్లాడుతూ ఎతమ ప్రాంతాల్లో అదనపు సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు మద్దతు కొనసాగించాలని కోరారు. కాగా, ఇటీవల కెబిఆర్ పార్కు సమీపంలో జాగింగ్ చేస్తున్న ఓ మహిళా సిసీ నిర్మాతపై ఆకతాయిలు వేధింపులకు గురి చేసిన సంఘటన తెలిసిందే. వీఐపీలతోపాటు మార్నింగ్ వాకర్లకు ప్రసిద్ధి చెందిన కేబిఆర్ పార్కులో గతంలోనూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. 2021 నవంబర్‌లో టాలీవుడ్ నటి షాలు చౌరాసియా ఈవినింగ్ వాక్ చేస్తున్నప్పుడు దాడి చేశారు. దాడిని ప్రతిఘటించే క్రమంలో ఆమెకు గాయాలయ్యాయి. అదే నెలలో గుర్తు తెలియని వ్యక్తి తనను వేధించి డబ్బులు లాక్కెళ్లాడని మరో మహిళా ఫిర్యాదు చేసింది. కెబిఆర్ పార్కు పరిధిలో ఆకతాయిలు ఆగడాలు,దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో వెస్ట్‌జోన్ పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అసోసియేషన్ సభ్యులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి లభిస్తుంది

మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేందర్ ముదిరాజ్

పుప్పాలగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేందర్ ముదిరాజ్

నార్సింగి, జూలై 15 ప్రభాతవార్త : సేవా కార్యక్రమాలతోనే అనంతమైన సంతృప్తి లభిస్తుందని మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ పరిధి లోని పుప్పా లగూడ, నెక్‌నాంపూర్ ప్రభుత్వ పాఠ శాలలో వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, నోటు పుస్తకాలు, దస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రానికి చైర్మన్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా స్థిరపడ్డ వారు సర్కారు బడుల్లో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు చేతనైన సహాయం చేయాలన్నారు. గత 12.సంవత్సరాలుగా వాసవీ వెల్ఫేర్ అసోసియేషన్ క్రమం తప్పకుండా ఈ రకమైన సేవ చేస్తుండడం అభినందనీయమన్నారు. స్వచ్ఛంద సంస్థలు, దాతలు మరింత మంది ముందుకు వచ్చి పేద విద్యార్థులకు చేయూత నివ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యాదగిరి, కార్యదర్శి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మరాసిపేట భూములపై హైకోర్టు తీర్పు అమలు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న యుగేందర్‌బాబు, భూపేష్‌సాగర్

హైదరాబాద్,జూలై 15,ప్రభాతవార్త: మేడ్చల్ జిల్లా శామీర్‌పేట్ మండలం బొమ్మరాసిపేట భూములపై హైకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని మాజీ ఎంపి దుగ్గి రాల బలరామకృష్ణ మనువడు దుగ్గిరాల యుగేందర్‌బాబు డిమాండ్ చేశారు. భూకబ్జాకు వ్యతిరేకంగా అప్పటి జాయింట్ కలెక్టర్ ,ఆర్‌డివో అమలు చేసి అసలైన పట్టాదారులకు న్యాయం చేయాలన్నారు. ఈమేరకు శనివారం కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైకోర్టు న్యాయవాదులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ వెంకటేశ్వర్లు , బిసి సంక్షేమసంఘం గ్రేటర్ అధ్యక్షులు భూపేష్‌సాగర్‌లతో కలిసి మాట్లాడారు. 1965లో బొమ్మరాసిపేట గ్రామ పరిధిలో గుడివాడ మాజీ ఎంపి దుగ్గిరాల బలరామకృష్ణతోపాటు మరో 21మంది 1049 ఎవకరాల భూమిని కొనుగోలు చేశారని ఆయన తెలిపారు. ఈభూ మిని కొనుగోలు చేసిన వారిలో కొంతమంది అమెరికా వెళ్ళారని, మాజీ ఎంపి 1982లో చనిపోయిన తర్వాత కొంతమంది నకిలీ డాక్యూమెంట్లు సృష్టించి ఈభూమిని కబ్జాచేశారన్నా రు. ఈభూకబ్జావెనుక అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు, ఒక మంత్రి కూడా ఉన్నాడని ఈవిషయంలో సిఎం కెసిఆర్ జోక్యం చేసుకుని అసలైన పట్టాదారులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పాతబస్తీలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

చార్మినార్ పరిసరాల్లో బందోబస్తు ఏర్పాట్లలో ఎసిపి

చార్మినార్,జూలై 15 ప్రభాతవార్త : హైదరాబాద్ పాత నగరంలో ఈ నెల 16వ తేదీ ఆదివారం జరగనున్న ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండ దక్షిణ మండలం పోలీసులు కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.పాతబస్తీలోని చార్మినార్, ఫలక్‌నుమా, ఛత్రినాక, మీర్‌చౌక్ డివిజన్ల పరిధుల లోని అన్ని శ్రీ మహంకాళీ దేవాలయాలు వద్ద పోలీసులు కాపలా కాస్తున్నారు.బోనాలు జాతర ఉత్సవాలు సందర్భంగా ఆదివారం లాల్‌దర్వాజ శ్రీ సింహ వాహినీ మహంకాళీ అమ్మవారిని,హరిబౌలి శ్రీ అక్కన్న మాదన్న మహంకాళీ అమ్మవారిని,మీరాలంమండి శ్రీ మహంకాళేశ్వరీ అమ్మవారితో పాటు అన్ని దేవాయలలో ఉన్న అమ్మవార్లను పూజించటానికి వేలాది మంది భక్తులు తరలి రానున్నారు.పాతబస్తీ నుంచి దూరం ప్రాంతాలకు వెళ్లిన ప్రజలు సైతం అమ్మవార్లను దర్శించుకోవటానికి రానున్న నేపథ్యంలో పాతబస్తీలో గట్టి బందోబస్తును

మానవ మనుగడకు నీరే ప్రాణాదారం

-కొత్త బోరుమోటర్లను బిగించిన సర్పంచ్

నందిగామ 7వ.వార్డులో మంచినిటి బోరుమోటరు ప్రారంభించిన సర్పంచ్

నందిగామ జూలై15,ప్రభాతవార్త :
మానవ మనుగడకు నీరే ప్రాణాధారమని ప్రతి ఒక్కరూ నిటిని పొదుపుగా వాడాలని నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం నందిగామ మండల కేంద్రంలోని 7వ.వార్డులో నూతన బోరు మోటర్లను బిగించారు.బోనాల పండుగ నేపథ్యంలో కాలనీలో మంచినీటి బోరు మోటర్లను బిగించడం పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.బోనాల పర్వదినం సందర్భంగా మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు చెన్నగళ్ల కమలమ్మ,నాయకులు తుప్పుడు శ్యామయ్య,తప్పుడు నర్సింహ్మ,శివ్వగల్ల రమేష్,ఎర్రగారి కృష్ణ, ఎండి సలాం,షంషోద్దిన్ ,కోర్న గోపాల్,చెన్నగల్ల బాల్ రాజ్,కోర్న రమేష్,తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం

-మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన విద్యాకమిటీ చైర్మన్

హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న విద్యాకమిటీ చైర్మన్ జే.రాములు

నందిగామ జూలై15,ప్రభాతవార్త :
సర్కారు బడులలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక విలువలతో కూడిన నాణ్యమైన భోజనం అందించడమే సిఎం కెసిఆర్ లక్ష్యంగా పెట్టుకున్నారని నందిగామ హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్ జాంగారి రాములు అన్నారు.శనివారం మండల కేంద్రమైన నందిగామలో ఉన్న హైస్కూల్‌లో జరిగిన పేరంట్స్ మీటింగ్ అనంతరం పాఠశాలలో విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.విద్యార్థుల తల్లిదండ్రులు తప్పని సరిగ్గా పెరంట్స్ మీటింగ్‌కు హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం ఎవి.దినేష్,విద్యాకమిటీ వైస్ చైర్మన్ భాగ్య,తదితరులు ఉన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారించాలి

సమ్మెలో పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రామస్వామి

షాబాద్, జూలై 15, ప్రభాతవార్త :
కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని లేకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రామస్వామి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెను ప్రారంభించి పది రోజులు అవుతున్న ప్రభుత్వం కనీసం చర్చలు కూడా చేయకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం కనీస సౌకర్యాలను కల్పించాలని కనీస వేతనాలను కూడా పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంపీలు, ఎమ్మెల్యే జీతాలు పెంచుకుంటున్నారు కానీ రోజు 8గంటలు పని చేసి గ్రామాలను మండల కేంద్రాలను పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతున్న పంచాయతీ కార్మికుల జీతాలు మాత్రం పెంచకపోవడం శోచనీయమని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేకపోతే ఈ పోరాటాన్ని మరింత ఉధృతంగా నిర్వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బీకెఎంయూ జిల్లా అధ్యక్షుడు జె.అంజయ్య, సీపీఐ మండల కార్యదర్శి నక్క జంగయ్య, మల్లేష్,గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు ఉన్నారు.

తెలంగాణ ప్రజాచైతన్య సమితి మండల అధ్యక్షుడిగా పరమేష్

రావుల పరమేష్‌కు నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

షాబాద్, జూలై 15, ప్రభాతవార్త :
తెలంగాణ ప్రజాచైతన్య సమితి షాబాద్ మండల అధ్యక్షునిగా నాగర్‌గూడ చెందిన రావుల పరమేష్‌కు తెలంగాణ ప్రజాచైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు రాపోలు నర్సింలు నియామకం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఉమ్మడి ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున్న ఉద్యమం చేస్తామని తెలిపారు.రైతులను అభివృద్ధి చేసేది పోయి రుణమాఫీ 5 సంవత్సరాలు అయినప్పటికి ఇప్పటికి రుణమాఫీ చేయడం లేదన్నారు. ఈ ప్రజాచైతన్య తరపున రుణమాఫీ చేయకుంటే పెద్ద ఎత్తున్న ఉద్యమం చేస్తామన్నారు. రైతులకు సబ్సిడీ ఎరువులు ఇవ్వాలని సబ్సిడీ విత్తనాలు కూడా ఇవ్వాలన్నారు. రైతు రాజ్యం కాబట్టి రైతులను ఆదుకోవాలన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదని రైతుబిడ్డ కష్టపడుతుండు కాబట్టి రైతులను ఆదుకోవాలని సబ్సిడీలు ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎర్ర నర్సింలు, శంకరయ్య, బలరాం, సత్తయ్య, శ్రీకాంత్, విజేందర్‌చారి, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

నజ్దిక్ సింగారంలో బుద్ధ మహాధ్యాన పిరమిడ్ ప్రారంభోత్సవం

యాచారం, జూలై 15 ప్రభాతవార్త : యాచారం మండల పరిధిలోని నజ్దిక్ సింగారం గ్రామంలో బ్రహ్మర్షి పితామహులు సుభాష్ పత్రిజి మార్గదర్శకత్వంలో నిర్మించిన బుద్ధ మహా ధ్యాన పిరమిడ్‌ను శనివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధ్యానంతో మానసికంగా ప్రశాంతంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిరమిడ్ మాస్టర్ మారం శివప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.

ధ్యాన కేంద్రంలో స్వామిజి, ఎమ్మెల్యేలు

సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చర్యలు

శంకర్‌పల్లి, జూలై 15 ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అందేవిధంగా చర్యలు తీసుకుంటానని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం అన్నారు. శనివారం శంకర్‌పల్లి మండలంలోని శేరిగూడ, కొండకల్, మోకిల తండా, మోకిల గ్రామాల్లో గడప గడపకూ రత్నం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నారని అన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు నెలనెలా పింఛన్లు అందిస్తున్నారని అన్నారు. రైతులకు రైతు బందు, బీమా, తదితర సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా గ్రామాలకు తాగునీరు అందిస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాధించి మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అవడం ఖాయమని అన్నారు. పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా వారి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండకల్ ఎంపిటిసి బద్దం సురేందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి బీర్ల నరసింహ, జనవాడ వార్డు సభ్యుడు శివ, మోకిల మాజీ ఎంపిటిసి యాదయ్య, శంకర్‌పల్లి మున్సిపల్ కౌన్సిలర్ గుండేటి శ్రీనాథ్ గౌడ్, నాయకులు గోవిందర్‌రెడ్డి, సింహం రాజు, శంకర్ నాయక్, రజనీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి మండలంలోని శేరిగూడ, కొండకల్, మోకిల తండా, మోకిల గ్రామాల్లో గడప గడపకూ రత్నం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం

అవకాశాలను అందిపుచ్చుకొని... జీవితంలో స్థిరపడాలి

- పాలమూరు ట్రస్ట్ ఛైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి
- పాలమూరు, శ్రేయస్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా 2.0
- భారీగా తరలివచ్చిన కంపెనీలు, నిరుద్యోగులు

సమావేశంలో మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి.

షాద్‌నగర్, జూలై 15, (ప్రభాతవార్త) :
ప్రస్తుత తరుణంలో నిరుద్యోగ యువతి యువకులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నతంగా స్థిరపడే దిశగా ముందుకు సాగాలని పాలమూరు ట్రస్ట్ ఛైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. రెండు రోజుల పాటు సాగే మెగా జాబ్ మేళాను బుధవారం పట్టణంలోని ఈడెన్ ప్లాజా ఫంక్షన్ హాల్‌లో పాలమూరు ట్రస్టు, శ్రేయస్ కన్సల్టెన్సీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలమూరు ట్రస్ట్ ఛైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు తదితరులు హాజరై నిరుద్యోగ యువతులతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు జాబ్‌మేళా 2.0కు హాజరైన కొంత మంది నిరుద్యోగులతో పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడి వారికి దిశానిర్దేశం చేశారు. సుమారు 5000 ఉద్యోగాలు లక్ష్యంగా జాబ్‌మేళాకు షాద్‌నగర్ నియోజకవర్గం చుట్టుపక్కల ఉన్న 100 కంపెనీల ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరైయ్యారు. మొదటి రోజు అయిన శనివారం సుమారు 3000 వేల మంది నిరుద్యోగ యువతి యువకులు జాబ్‌మేళాకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జాబ్‌మేళాను ఉద్దేశించి పాలమూరు ట్రస్ట్ ఛైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... చక్కగా చదువుకొని ఉన్నతమైన స్థానాల్లో నిలబడాలి అనుకున్న నిరుద్యోగులకు ఈ జాబ్ మేళా ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. స్థానికంగా ఉన్న పరిశ్రమల పట్ల స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు రావు అనే ఒక అపోహ ఉందని, ఆ అపోహను ఎవరు నమ్మొద్దని, స్థానిక ఉద్యోగులతోనే ఏ పరిశ్రమ అయిన ప్రగతిని సాధిస్తుందని ఆయన నిరుద్యోగులకు సూచించారు. పదవ తరగతి నుంచి పీజీలు చేసిన నిరుద్యోగుల వరకు ప్రతి ఒక్కరికి ఇక్కడ ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నామని, వందలాది కంపెనీలు ఈ జాబ్‌మేళాకు రావడం జరిగిందని, నిరుద్యోగులు తమకు నచ్చిన కంపెనీలను ఎంచుకొని ఉద్యోగాలు సాధించుకోవాలని ఆయన సూచించారు. చదువుతో పాటు, ఇతర సాంకేతిక రంగాల్లో సహితం రాణించే నిరుద్యోగులకు మరిన్ని అవకాశాలు ఉంటాయని ఆయన అన్నారు. గత సంవత్సరం నిర్వహించిన జాబ్‌మేళాలో 632 మంది ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడుతున్నారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తమ పాలమూరు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 24 సేవా కార్యక్రమాలు చేపట్టామని, ప్రజలు అన్నిటిని స్వీకరించి మమ్ములను మరింత ప్రోత్సహిస్తున్నారని అందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో 25వ సేవ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటామని ఆయన తెలిపారు. ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలని ఆయన నిరుద్యోగ యువతకు ఆల్‌దీ బెస్ట్ చెప్పారు. అనంతరం పలువురు నాయకులు పాలమూరు ట్రస్ట్ ఛైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించి ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టి ప్రజలకు సేవా చేయాలని వారు మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, ఆకుల ప్రదీప్, మోహన్‌సింగ్, మాజీ వైస్ ఎంపీపీ పసుల నర్సింహా, లష్కర్‌నాయక్, శ్యాంసుందర్‌రెడ్డి, శేఖర్‌అప్ప పాల్గొన్నారు.

టిపిసిసి ప్రచార కార్యనిర్వాహణ సభ్యులుగా అంగోతు వెంకటేష్

యాచారం,జులై15,ప్రభాతవార్త :
కాంగ్రెస్ పార్టి కోసం అహర్నిశలు కష్టపడే అంగోతు వెకంటేష్‌కు టిపిసిసి ప్రచార కార్యనిర్వాహన సభ్యులుగా బాధ్యతలు అప్పగించడం పై యాచారం కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మండల పరిదిలోని తక్కలపల్లితండా గ్రామపంచాయతికి చెందిన అంగోతు వెంకటేష్ అద్యాత్మికతోపాట్టి కాంగ్రెస్ పార్టిలో ముఖ్యులతో సత్‌సంబందాలు కలిగి ఉండి కాంగ్రెస్ పార్టి కార్యకలాపాలలో క్రీయాశీలిగా పనిచేస్తుంటారు.అయన పనితన్నాన్ని గుర్తించి టిపిసిసి ప్రచార కార్యనిర్వాహన సభ్యులుగా బాద్యతలు అప్పగించడంతో ఇబ్రహింపట్నం నియోజకవర్గం యాచారం మండల కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు అర్హం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టిలో బడుగు బలహినవర్గాలకు సమగ్రవంతంగా అన్ని వర్గాలకు సముచిత న్యాయం జరుగుతుందన్నారు.కార్యనిర్వహానలో నిబదతతో పనిచేవారికి పదవులు అనేటివి అవే వస్తాయని నా పై నమ్మకం తో ఈ బాద్యత అప్పగించిన కాంగ్రెస్ పార్టి పెద్దంలదరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో రాష్ట్రంలో బడుగు బలహినవర్గాల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టి అధికారంలోకి రావాలని కోరారు.కేంద్రంలో బిజేపి రాష్ట్రంలో బీఆర్ఎస్ సంప్పనులకు కోమ్ముకాస్తు నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని తివ్ర అవేదన వ్యక్తం చేశారు.ఎస్సి,ఎస్టి,బిసి కార్పోరేషన్ నిదులన్ని దారి మళ్ళించడంతో బహుజనులకు తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిరుపేదల సంక్షేమానికి పెద్దపీట వేసేవారని గుర్తుచేశారు.భారతీయ జనతపార్టి కేవలం సంపన్నులకు కోమ్ముకాస్తు దేశ సంపద కార్పోరేటర్లకు అప్పగిస్తున్నాయని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్ వం త్యాగాలకు ప్రతిరూపమని అన్నారు.ప్రజలు అన్ని గమనిస్తున్నారని వచ్చే ఎన్నికలో తగిన గుపాఠం చేబుతారని హితవు పలికారు.కేంద్రంలో రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని దీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టి సీనియర్‌లతో అంగోతు వెంకటేష్

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తమ వంతు సహకారం

-బిఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి

రాయిలాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిని బిఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి

మేడ్చల్, జులై 15. ప్రభాతవార్త ః
గ్రామాల్లోని మౌళిక వసతుల కల్పనకు తమ వంతు వంతు కృషి చేస్తూ అన్ని విదాల సహయ సహకారాలను అందిస్తున్నామని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి తనయుడు, బిఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని రాయిలాపూర్, బండమాదారం గ్రామాల్లో పర్యటించిన ఆయన స్వంత డబ్బులు వెచ్చించి గ్రామ రోడ్లు, దేవాలయాల వద్ద సీసీ రోడ్లు వేయిస్తామని హామి ఇచ్చి నిర్మాణ పనులను ఆయన ప్రారంభించాడు. అదే విదంగా బండమాదారం గ్రామంలోని పోచమ్మ ఆలయ నిర్మాణానికి సహకారం అందిస్తామని, అందుకు ముందస్తుగా శనివారం గ్రామస్తులకు రూ. 1 లక్ష విరాళాన్ని అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గం లోని గ్రామాల్లో కనీస వసతుల కల్పనకు తమ వందు బాధ్యతగా సిసి రోడ్లు, అంతర్గత మురికి కాలువల నిర్మాణంతో పాటు దేవాలయాల అభివృద్ధికి స్వంత నిదుల వెచ్చింది పనులు చేపడుతున్నామని తెలిపాడు. అందుకు గ్రామాల్లో పర్యటించి స్థానిక ప్రజా ప్రతినిదులు, నాయకులతో చర్చించి అవసరమగు పనులను గుర్తిస్తున్నామన్నాడు. తమ శక్తిమేర స్వంత డబ్బులతో పనులు చేపట్టి గ్రామాల అభివృద్ధి చేపడుతున్నామని తెలిపాడు. ప్రజల మేలు కోసం చేపడుతున్న అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరాడు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, సర్పంచ్‌లు నర్మదా గోపాల్‌రెడ్డి, శ్యామల ప్రభాకర్‌రెడ్డి, మేడ్చల్ పిఎసిఎస్ మాజి చైర్మన్ అంతిరెడ్డి, ఎంపిటిసి అనూప శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు విజయనందరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్‌రెడ్డి, నర్సింహ, సాయికుమార్, స్థానిక నేతలు గోపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

నాగారం సెరినిటిలో బోనాల పండుగ

పోతరాజు వేషధారణలో నాగారం సెరినిటి విద్యార్థులు

కీసర,జులై15,ప్రభాతవార్తః
నాగారం సెరినిటిలో బోనాల పండుగ సంబురాలను శనివారం ఘనంగా నిర్వహించారు.పాఠశాల విద్యార్థులు పోతరాజు వేషం వేయడంతో చూసిన వారు అలరించి పోయారు.ఈ కార్యక్రమంలో కరస్పాడెంట్ నోముల జంగిరెడ్డి,ప్రిన్సిపల్ వసంత తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన వీర్లపల్లి శంకర్

జిల్లెడు చౌదరిగూడ, జులై 15,(ప్రభాతవార్త):
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ధర్మ్యతాండ సర్పంచ్ ఉమ్లి శుక్రవారం మృతి చెందింది. శనివారం అత్యక్రియలు చేశారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఉమ్లి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి అంత్యక్రియల నిమ్మితం రూ.20వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్లీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, గాలిగూడ సర్పంచ్ పాలమురు యాదయ్య, కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు వడ్డె వెంకట్‌రాములు, పిఎసిఎస్ డైరెక్టర్ జితెందర్‌రెడ్డి, నాయకులు పురుశోత్తంరెడ్డి, మల్లేష్, చందునాయక్, రాజు, సలీం, గోబ్రనాయక్ తదితరులు ఉన్నారు.

కీసర పుడమి విద్యార్థులుకు పోలీస్‌స్టేషన్‌పై అవగాహన

కీసర పుడమి విద్యార్థులకు స్త్రీ సంక్షేమ శాఖపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వెంకటేష్

కీసర,జులై15,ప్రభాతవార్తః
కీసర పుడమి విద్యార్థులకు పోలీస్‌స్టేషన్‌పై శనివారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ స్త్రీ సంక్షేమ శాఖపై అవగాహన కల్పించారు.పోలీస్‌స్టేషన్‌లో ఉండే గన్‌లు ఎలా వాడాలి,అందులో ఎంత గ్యాస్ నింపాలి,అందులో ఎన్ని బుల్లెట్‌లు వేయాలి అనేదానిపై అవగాహన కల్పించారు.స్టేషన్‌లో విద్యార్థులకు సెల్‌ల గురించి వివరించారు.విద్యార్థులు ఉపాద్యాయులతో ఎలా ఉండాలి,తల్లిదండ్రులతో ఎలా మెలగాలి అని వివరించారు.2వ తరగతి నుండి 7వ తరగతి విద్యార్థులు ఎలా ఉండాలో వివరించారు.పుడమి పాఠశాల విద్యార్థులు చెప్పినవన్ని చాలా శ్రద్ధగా విన్నారని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పుడమి విద్యార్థులు దీపిక,శిరీష,వసంత,సరిత తదితరులు పాల్గొన్నారు.

పిల్లల శారీరక ఎదుగుదలకు నులిపురుగుల నివారణ మాత్రలు వేయాలి

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ అవగాహన సదస్సులో ప్రసంగిస్తున్న డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ దామోదర్

మొయినాబాద్, జూలై 15 ప్రభాతవార్త:
పిల్లల్లో శారీరక ఎదుగుదలకు నులిపురుగుల నివారణ మాత్రలు తప్పకుండా వేయాలని డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ దామోదర్ తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ అవగాహన సదస్సు మొయినాబాద్ మండలం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు, డిపార్టుమెంట్ అధికారులతో కలిసి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ దామోదర్ మాట్లాడుతూ రెండు సంవత్సరాల వయస్సు నుంచి 19 మధ్య ఉన్న బాల బాలికలకు అందరికి కూడా తప్పకుండా ఈ నెల 20వ తేదీన నులిపురుగుల నివారణ మాత్రలు వేయాలని సూచించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని మినహాయించి మిగతా వారికి భోజనం చేసిన అరగంట తర్వాత మాత్రలు వేయాలని తెలిపారు. ఎవరైనా ఆ రోజు పాఠశాలకు హాజరు కాకపోతే తర్వాత రోజు వారికి మాత్రలు వేయాలని సూచించారు. ఉపాధ్యాయులు అంతా సహకరించి ఈ మాత్రలు వేయాలని, వారి ఆరోగ్య, మానసిక ఎదుగుదలకు దోహదపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ వాణి, సంతోషం, బలరాం, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొత్త సిఐని కలిసిన కాంగ్రెస్ నేతలు

నూతన సిఐ ఏ.వి.రంగాను కలిసిన సురంగల్ కాంగ్రెస్ నాయకులు

మొయినాబాద్, జూలై 15 ప్రభాతవార్త:
మొయినాబాద్ నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన ఏవి రంగాను సురంగల్ కాంగ్రెస్ నేతలు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. సిఐని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు విడుదల మహేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు. సిఐని కలిసి శాలువా కప్పి సన్మానించారు. సిఐగా బాధ్యతలు చేపట్టిన రంగాను తాము సాదరంగా ఆహ్వానిస్తున్నామని మహేందర్‌రెడ్డి అన్నారు. సిఐ మాట్లాడుతూ తాను ఎక్కడ పని చేసినా ప్రజా సేవ చేయడంలో ముందుంటానని, అవకతవకలకు పాల్పడనని, రాగద్వేషాలకు అతీతంగా పని చేస్తానని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా మండల ప్రజలు తనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగని ఎట్టయ్యగౌడ్, మాజీ వార్డు సభ్యుడు సురంగల్ నరసింహగౌడ్, మైసయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

రాచమల్ల చెన్నమ్మ మెమోరియల్ ట్రస్ట్ తరఫున నోట్ పుస్తకాలను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యుడు రాచమల్ల సిద్ధేశ్వర్

శంకర్‌పల్లి, జూలై 15 ప్రభాతవార్త:
విద్యార్థులు తమ లక్ష్యాలను ఉన్నతంగా చేసుకుని ముందుకు వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యుడు రాచమల్ల సిద్ధేశ్వర్ పేర్కొన్నారు. శంకర్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలిక)లో శనివారం ఆయన రాచమల్ల చెన్నమ్మ మెమోరియల్ ట్రస్ట్ తరఫున నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిద్ధేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదవి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు తమ ట్రస్ట్ తరఫున నోట్ పుస్తకాలు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు ప్రకాష్‌గుప్తా, బలవంత్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు సుధాకర్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ సమీ ఉద్దీన్, రాఘవరెడ్డి, చంద్రారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నందివనపర్తిలో బస్‌పాస్‌ల ప్రత్యేక శిబిరం

-75 మంది వికలాంగుల దరఖాస్తుల స్వీకరణ



బస్‌పాస్‌ల ధరఖాస్తులను స్వీకరిస్తున్న ఆర్‌టిసి అధికారులు

యాచారం, జూలై 15 ప్రభాతవార్త
మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో శనివారం ఆర్టీసి అధికారులు వికలాంగుల బస్‌పాస్‌ల ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 75 మంది వికలాంగులు తమ ధరఖాస్తులను అందజేసినట్లు ఆర్టీసి అధికారులు శ్రీరాములు, బాల మల్లేష్‌లు తెలిపారు. ఇట్టి బస్ పాస్‌లను మూడు రోజుల్లో అందజేస్తామని తెలిపారు. ఇట్టి బస్‌పాస్‌ల ప్రత్యేక శిబిరానికి సహకరించిన బిఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ బిలకంటి శేఖర్‌రెడ్డికి వికలాంగులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి యాచారం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ. 2 లక్షల బీమా చెక్కు పంపిణీ

యాచారం, జూలై 15 ప్రభాతవార్త
మండల పరిధిలోని మల్కీజ్‌గూడ

పలహారం బండ్ల ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే

పటాన్‌చెరువు, జూలై 15, ప్రభాతవార్త: ఆషాడ మాసం బోనాల పండుగను పురస్కరించుకొని పటాన్‌చెరువు పట్టణంలోని వివిధ కాలనీలలో నిర్వహించిన అమ్మవారి ఫలహారం బండ్ల ఊరేగింపు కార్యక్రమాలలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అమ్మవారి కరుణా కటాక్షాలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ విజయ్‌కుమార్, మాజీ ఎంపిపి యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అప్జల్, పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

గుంజోటిలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

గుంజోటిలో సిసిరోడ్డు పనులను ప్రారంభిస్తున్న చంద్రప్ప

న్యాల్‌కల్, జూలై 15, ప్రభాతవార్త: మండలంలోని గుంజోటి గ్రామంలో రూ. 25 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను మాజీ జడ్పీటిసి సభ్యులు బ్యాత చంద్రప్ప భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ బ్యాత చెన్నమ్మ, ఉపసర్పంచ్ మొగులప్ప, పంచాయితీ కార్యదర్శి సంతోష్‌కుమార్, వార్డు సభ్యులు, నాయకులు అంజన్న, శివన్న, అశోక్, ప్రభాకర్, తుల్జారాం, సిద్దన్న, సుధాకర్, శివరాజ్, వీరన్న, బస్వరాజ, క్రిష్ణ, సంగమేశ్, సంగయ్యస్వామి రాములు, వీరయ్యస్వామి పాల్గొన్నారు.

కాశీ జగద్గురువు సమక్షంలో శివచరణ్‌కు సన్మానం

శివచరణ్ పాటిల్‌ను సన్మానిస్తున్న వీరశైవ ధర్మ ప్రచార బాధ్యుల

సదాశివపేట, జూలై 15, ప్రభాతవార్త: వీరశైవ సమాజం చౌకీ మఠం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఇష్టలింగ పూజ కార్యక్రమంలో శనివారం సమాజ సేవతత్పరులు శివచరణ్‌పాటిల్‌ను శ్రీకాశీ జగద్గురువు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందచేశారు. ఈ సందర్భంగా కాశీ జగద్గురువు శివచరణ్‌కు ఆశీస్సులు అందచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వీరశైవ ధర్మ ప్రచార అధ్యక్షులు జగదీశ్ హిరేమఠ్, చౌకీమఠం అధ్యక్షులు చీల మల్లన్న, ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథ్, హమాంతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అనిశెట్టి జయప్రకాశ్, ట్రూడింగ్ కార్పోరేషన్ చైర్మన్ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

బూచినెల్లిలో సిసి రోడ్డు పనులకు శ్రీకారం

బూచినెల్లిలో సిసి రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్, జూలై 15,ప్రభాతవార్త: మండలంలోని బూచినెల్లి గ్రామంలో 20 లక్షల సిడిఎఫ్ నిధులతో సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఢిల్లీ వసంత్, ఆత్మ కమిటి చైర్మన్ పెంటరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాజుద్దీన్, ఇప్పేపల్లి సొసైటీ చైర్మన్ మచెందర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజు నాయకులు అబ్బాస్ మియా, ఇజ్రాజియల్ బాబి, జనార్ధన్, దత్తు ముదిరాజన శ్రీనివాస్, సుధాకర్, గౌసోద్దిన్, రత్నం, శంకర్, బక్కప్ప, అధికారులు పాల్గొన్నారు.

కుప్పానగర్‌లో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్

కుప్పానగర్‌లో సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ లక్ష్మీబాయి

ఝరాసంగం, జూలై 15, ప్రభాతవార్త: మండలంలోని కుప్పానగర్ గ్రామంలో ఎస్సీ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ లక్ష్మీబాయి భూమి పూజలు నిర్వహించ పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లక్ష్మిబాయి మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి జడ్పీటిసి సభ్యులు వినీల నరేష్ 5లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రవి, మాజీ సర్పంచ్ శంర్ మాజీ ఎంపిటిసి సభ్యులు దశరథ్, చంద్రప్ప, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు రాజ్‌కుమార్ స్వామి, కృష్ణ, ప్రకాశం, రఘు, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇష్టలింగ పూజ

సదాశివపేట, జూలై 15, ప్రభాతవార్త: కాశీ జగద్గురువు డాక్టర్ చంద్రశేఖర్ శివాచార్య మహాస్వామి సానిధ్యంలో ఏడు రోజులుగా నిర్వహిస్తున్న ఇష్టలింగ పూజ, సిద్ధాంత శిఖామణి ప్రవచనాల కార్యక్రమాలను తిలించేందుకు పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని మహాస్వామిని దర్శించుకుంటున్నారు. ఇష్టలింగ పూజలో 500 మంది సామూహికంగా పాల్గొంటూ పూజలు చేస్తుండగా ప్రతి నిత్యం సాయంత్రం చేస్తున్న ప్రవచనాలు వినేందుకు 8వందల మంది భక్తులు చేరుకుంటున్నారిన చౌకి మఠం అధ్యక్షులు చీల మల్లన్న, ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథ్‌లు పేర్కొన్నారు. ప్రవచనామృత కార్యక్రమంలో షటస్థల బ్రహ్మీ శ్రీ శివయోగి శివాచారి మహాస్వామి, షటస్థల బ్రహ్మీ శ్రీ గురు సిద్ధ మణికంఠ మహాస్వామి, డాక్టర్ హన్మంతయ్య, అంజిరెడ్డి, వీరశైవ సమాజం గౌరవ అధ్యక్షులు బోడగామ శ్రీశైలం, కోశాధికారి పులిమామిడి వీరేశం, సమాజం గౌరవ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభించిన జడ్పీటిసి, ఎంపిపి

మునిపల్లి, జూలై 15, ప్రభాతవార్త: మండలంలోని పెద్ద గోపులారంలో శనివారం సిసి రోడ్డు పనులను జడ్పీటిసి సభ్యులు పైతర మీనాక్షి సాయి కుమార్, ఎంపిపి అధ్యక్షులు గౌడిగామ శైలజ శివశంకర్‌లు గ్రామ సర్పంచ్ కీర్తి కుమారితో కలిసి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి, ఎంపిపి అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామంలో 20 లక్షల సిడిఎఫ్, గ్రామ పంచాయితీ నిధులతో సిసి రోడ్డు పనులకు శ్రీకారం చుట్టామన్నారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సిఎం కెసిఆర్, అందోల్ ఎమ్మెల్యే చింటి క్రాంతి కిరణ్‌లు ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పైతర సాయికుమార్, మండల పార్టీ అధ్యక్షులు విజయకుమార్, మాజీ ఎంపిపి అధ్యక్షులు చెంద్రన్న, నాయకులు శివశంకర్, సొలార్ జిఎం జగదీశ్వర్, బాగయ్య, నేతి అంజన్న, మాజీ సర్పంచ్ బక్కన్న, తుడుం సుభాష్, అంజి జనార్ధన్, బేగరి నర్సింలు, వార్డు సభ్యులు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

పెద్దగోపులారంలో సిసిరోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపిపి, జడ్పీటిసి

చెరుకు రైతుల బకాయిల చెల్లింపునకు కృషి

ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్, జూలై 15, ప్రభాతవార్త: ట్రైడెంట్ చక్కర కర్మాగారానికి చెరుకును తోలిన రైతులకు కర్మాగారం బకాయి పడిన రూ. 12.5 కోట్లను త్వరలో యాజమాన్యం చెల్లించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు అన్నారు. శనివారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బకాయిల చెల్లింపు కోసం యాజమాన్యంతో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఎంపి బిబి పాటిల్, కేన్ కమీషనర్ తదితరులతో హైదరాబాద్‌లో ప్రత్యేకంగా సమావేశం అయినట్లు, ఇప్పటి వరకు రైతులకు 2 కోట్ల 90 లక్షల రూపాయలు మాత్రమే చెల్లించినట్లు, పక్షం రోజుల్లో రైతులకు బకాయి డబ్బులు చెల్లిస్తమని యాజమాన్యం హామి చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. బకాయి డబ్బులు హామి మేరకు చెల్లించకుంటే కర్మాగారం ఆస్తులను ఆర్‌ఆర్ చట్టం ప్రకారం స్వాధీనం చేసుకుని వేలం వేసి రైతులకు బకాయి డబ్బులను చెల్లించాల్సి వస్తుందని కర్మాగార యాజమాన్యానికి హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు. కొంతరు రైతులను మాయమటాలు చెప్పి రెచ్చగొట్టే యత్నం చేస్తున్నారని విమర్శించారు. బకాయిలను మూడు పద్ధతిలో చెల్లించేందుకు యామజాన్యం ఒప్పుకుందని ఎమ్మెల్యే భరసా చేశారు. ఈ మారు ఫ్యాక్టరీలో చెరుకు క్రషింగ్ చేసేందుకు ప్రభుత్వం తగు తీసుకుటుందని, కర్మాగారం క్రషింగ్ చేయలేని పరిస్థితిలో ఉంటే రైతులు ఇతర కర్మాగారాలకు తాము పండించిన చెరుకును ఇతర కర్మాగారాలకు తరలించేందుకు మంత్రి హరీష్‌రావు సహకారంతో లగు ఏర్పాట్లు చేస్తామని హామి చేశారు. కార్యక్రమంలో డిసిఎంస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, బిఆర్ఎస్ నాయకులు ఢిల్లీ వసంత్, పట్టణ, మండల అధ్యక్షులు సయ్యద్ మోహియోదినదన, యంజి రాములు, కోహీర్, ఝరాసంగం, న్యాల్‌కల్, మొగుడంపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు నర్సింలు యాదవ్, రాచయ్యస్వామి, మున్పూర్ రవీందర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భిక్షాటన చేస్తున్న కార్మికులు

గ్రామ పంచాయతీ కార్మికుల భిక్షాటన

కాళ్లకాల్, జూలై 15 ప్రభాతవార్త: మనోహరాబాద్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుల నిరవధిక సమ్మె శనివారంతో 10వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు ఇంటింటికీ తిరిగి భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసీఫ్ మాట్లాడుతూ పది రోజులుగా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సమ్మె చేస్తున్నా స్పందించకపోవడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేటలో...

భిక్షాటన చేస్తున్న కార్మికులు

పెద్దశంకరంపేట, జూలై 14 ప్రభాతవార్త: పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కార్మికులు శనివారం పెద్దశంకరంపేట పట్టణంలో భిక్షాటన నిర్వహించారు. సమస్యలపై పంచాయితీ కార్మికులు రోజూ వినూత్న నిరసనలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా మండల పంచాయితీ కార్మికుల సంఘం అధ్యక్షులు పల్లెబోయిన రాములు మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యంతో పాటు వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు దాసు, సురేందర్, చాకలి రాములు, సంగయ్య, మల్లేశం, సాయిలు, లచ్చమ్మ, సాయమ్మ ఉన్నారు.

ప్రజాసమస్యలను పట్టించుకోని ప్రభుత్వం : మాజీ ఎమ్మెల్యే

కాంగ్రెస్ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

కాళ్లకాల్, జూలై 15 ప్రభాతవార్త: ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని సిద్ధిపేట డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ ఆత్మ గౌవర యాత్రలో భాగంగా మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట గ్రామంలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరబోయిన గోపాల్, వి. సత్యనారాయణ, కె.శ్రీనివాస్‌గౌడ్, ఎ.ప్రభాకర్‌గౌడ్, నాగరాజు యాదవ్, దాసారం నాగరాజు, మహేష్, వెంకటేష్, సత్యనారాయణ, బాలరాజ్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

కాళ్లకాల్, జూలై 15 ప్రభాతవార్త: వర్షాకాలంలో ప్రజలకు సీజనల్ వ్యాధులురాకుండా వైద్యులు అవగాహన కల్పించాలని మనోహరాబాద్ ఎంపీపీ పురం నవనీతరవి అన్నారు. శనివారం మనోహరాబాద్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలకు అవసరమైన మందుల కొరత లేకుండా చూడాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంల మనోహరాబాద్ సర్పంచి చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, ఎంపీడీవో యాదగిరిరెడ్డి, డాక్టర్ జ్యోత్స్న, వైద్యాధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ పురం నవనీత రవి

విద్యార్థులతో మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు

టీచర్లు లేక ఇబ్బందులుపడుతున్న విద్యార్థులు

ఎబివిపి నాయకులు

మెదక్ మున్సిపాలిటీ, జూలై 15 ప్రభాతవార్త: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో శనివారం మెదక్ పట్టణంలోని బాలికల పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు సరిపడా టీచర్లు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం పెట్టడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, మరుగుదొడ్లు శుభ్రంగా లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇన్ని సమస్యలు ఉన్నప్పటికీ జిల్లా విద్యాధికారి స్పందించకపోవడం బాధాకరమని, ఈ సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు. లేనియెడల ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమం చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి ఉదయ్ సాయి, సుదీప్, వర్షిత్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

మాట్లాడుతున్న మండల వైద్యాధికారి వికాస్

పెద్దశంకరంపేట, జూలై 15 ప్రభాతవార్త: ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి వికాస్ అన్నారు. శనివారం పెద్దశంకరంపేటలోని పీహెచ్‌సీలో నిర్వహించిన ఆరోగ్య సమితి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలం ప్రారంభమైనందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, గ్రామాలలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని ఆయన సూచించారు. గ్రామాల్లో పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తిరుగుతూ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వీణ సుభాష్‌గౌడ్, పీహెచ్‌సీ సిబ్బంది రమణబాయి, సాయిలు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

111వ రోజుకు చేరుకున్న రెవెన్యూ దీక్షలు

రామాయంపేట, జూలై 15, ప్రభాతవార్త: రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటుచేయాలని చేస్తున్న నిరహార దీక్షలు నేటికి 111వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు రామాయంపేటలో రెవెన్యూ డివిజన్ ఉద్యమం జరుగుతుందని, ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరారు. బీసీ బందు,దళిత బందు ఆశ చూపి మి పార్టీలో ఇతర పార్టీల నాయకులను, కార్యకర్తలను ఎలాగైతే చేర్చుకున్నారో అంతే శ్రద్ధతో రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటుకు కృషిచేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఇతర పార్టీల నాయకులను బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకోవడంకాదు, మీ పార్టీలోఉన్న నాయకులను ఇతరపార్టీలోకి పోకుండా చూడలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు.

రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

-మండల వ్యవసాయాధికారి శ్వేత

కొల్చారం, జూలై 15 ప్రభాతవార్త: జూన్ 18, 2023 నాటికి పట్టా పాసు పుస్తకం వచ్చి ఇప్పటి వరకు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాని వెం టనే దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్వేత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 18-59 వయస్స వారు అర్హులని, అలాగే ఇది వరకు రైతుబీమా చేయించుకున్న రైతులు ఆధార్‌కార్డులో ఏమైనా మార్పులు ఉన్నా, నామినీని మార్చాలనుకున్నా క్లస్టర్ ఏఈవోను సంప్రదించాలని సూచించారు.

ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ స్పెషల్ డ్రైవ్‌కు అనూహ్య స్పందన

మెదక్ అర్బన్, జూలై 15 ప్రభాతవార్త: ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ స్పెషల్ డ్రైవ్‌కు అనూహ్య స్పందన వస్తుంది. మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రెండవ రోజైన శనివారం అనూహ్య స్పందన వచ్చింది. భారీగా యువతీ యువకులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బారులు తీరారు. క్యాంపు కార్యాలయ సిబ్బంది, నాయకులు సమన్వయంతో అందరికీ పూర్తి సహకారంతో అర్జీలు స్వీకరించారు. శనివారం సుమారు 1664 మంది దరఖాస్తు చేశారు.

ఒకవైపు కూల్చివేతలు మరోవైపు సమగ్ర విచారణ

పటాన్‌చెరువు, జూలై 15, ప్రభాతవార్త: 59 జీవో ప్రకారం నిర్ణీత డబ్బులు కట్టనివారి ఇళ్లు కూల్చివేతలు చేస్తున్నారు.మరోవైపు 59 జీవో సమగ్ర విచారణ జరుగుతుంది. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్‌లో కొన్ని ఏళ్లుగా నిరుపేదలు ఇళ్ళు నిర్మించుకుని జీవిస్తున్న ప్రజలు గతంలో 59 జీవో కింద ఇళ్లను క్రమబద్ధీకరించేందుకు దరఖాస్తు చేసుకున్నారు. విచారణ జరిపిన అధికారులు మార్కెట్ విలువను నిర్ణయిస్తూ రుసుము చెల్లించాలని తాఖీదులు ఇచ్చారు. పేదలు రుసుము చెల్లించకపోవడంతో రెవెన్యూ అధికారులు శనివారం పలు ఇళ్లను కూల్చివేశారు. 400 గజాలకు 25 లక్షల పైన రుసుము చెల్లించాల్సిందిగా తాఖీదులు ఇచ్చారు. దీంతో పేదలైన వారు ఎక్కడి నుంచి రూ.25 లక్షలు కట్టాలని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు 59 జీవో కింద క్రమబద్ధీకరించేందుకు బొల్లారంలోని పలు కాలనీలలో వారం రోజులుగా బృందాలుగా ఏర్పడి సమగ్ర విచారణ జరుపుతున్నారు.

పేదల ఇళ్లు కూల్చడంపై బైఠాయించి నిరసన తెలుపుతున్న బిజెపి నాయకులు

పేదల ఇళ్లను కూల్చివేస్తే ఊరుకోం : బిజెపి నాయకులు

59 జీవో పేరుతో పేదల ఇల్లు కూలిస్తే చూస్తూ ఊరుకోమని బొల్లారం బిజెపి అధ్యక్షులు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి హెచ్చరించారు.శనివారం గాంధీ నగర్‌లో రెవెన్యూ అధికారులు కూల్చివేస్తున్న ఇళ్ల వద్దకు చేరుకొని కార్యకర్తలతో కలిసి బైఠాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016లో 59 జీవో ప్రకారం దరఖాస్తు చేసుకుని డబ్బులు కట్టిన వారికి ఇంత వరకు క్రమబద్ధీ కరించలేదని ఇప్పుడు తగుదునమ్మా అంటూ రుసుము కట్టలేదని ఉద్దేశంతో నిరుపేదల ఇళ్లను కూల్చడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రవీందర్‌రెడ్డి, శివ, అరుణ్‌కుమార్, షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాపూర్‌లో గొర్రెలను పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

కృష్ణాపూర్‌లో గొర్రెలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ఝరాసంగం, జూలై 15, ప్రభాతవార్త: మండలంలోని కృష్ణాపూర్ గ్రామంలో శనివారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు యాదవులకు రెండవ విడత గొర్రెలను పంపిణి చేశారు. గొర్రెలను సాకుతూ ఆర్థికంగా స్థిరపడాలని యాదవులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమర్ జిత్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బొగ్గుల జగదీశ్, ఎంపిటిసి సభ్యులు విజయేందర్‌రెడ్డి, ఎంపి సంతోష్‌పాటిల్, కేతకి ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశం, బిఆర్ఎస్ నాయకులు ఢిల్లీ వసంత్, మాచ్నూర్ వెంకటేశం, మండల పశువైద్యాధికారి సునీల్ దత్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలను పంపిణీ చేసిన జడ్పీటిసి కొండల్‌రెడ్డి

గొర్రెలను పంపిణి చేస్తున్న జడ్పీటిసి కొండల్‌రెడ్డి

కంది, జూలై 15, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని రైతు వేదికలో యాదవులకు శనివారం జడ్పీటిసి సభ్యులు కొండల్‌రెడ్డి 6 యూనిట్ల గొర్రెలను(126 గొర్రెలు) పంపిణి చేశారు. 1 లక్ష 75వేల రూపాయల విలువగల గొర్రెలను లబ్దిదారులకు రెండవ విడత అందచేశారు. కందితో పాటు మండలంలోని బైతోల్ గ్రామానికి చెందిన లబ్దిదారులకు గొర్రెలను అందచేశారు. గొర్రెలను సాకుతూ ఆర్థికంగా స్థిరపడాలని లబ్దిదారులకు కొండల్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో పశువైద్యశాఖ అధికారి కెంపుల రాజు, కంది సర్పంచ్ విమల వీరేశం, ఎంపిపి అధ్యక్షులు సరళ, ఆత్మ కమిటి చైర్మన్ క్రిష్ణగౌడ్, నాయకులు మోహన్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు కరీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంపల్లిలో మొక్కల పంపిణీ

ఖమ్మంపల్లిలో మొక్కలు పంపిణి చేస్తున్న జడ్పీటిసి పైతర మీనాక్షి

మునిపల్లి, జూలై 15, ప్రభాతవార్త: మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో శనివారం గ్రామస్థులకు జడ్పీటిసి సభ్యురాలు పైతర మీనాక్షి సాయి కుమార్ మొక్కలను పంపిణి చేశారు. మొక్కలు అందుకున్న ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో మొక్కలు పెంచితే కలిగే ప్రయోజనాలపై గ్రామస్థులకు మీనాక్షి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యండి జాస్మిన్ గుడ్డుపటేల్, ఉప సరపంచ్ తుడుం శాంతమ్మ సుభాష్, మాజీ ఉప సర్పంచ్ తుడుం దుర్గయ్య, రైతు బంధు అధ్యక్షులు యాదయ్య గౌడ్, పంచాయితీ కార్యదర్శి శివకుమార్, డీలర్ ఫైసల్ పటేల్, అంగన్‌వాడి టీచర్ ఎల్లగారి నాగలత, కలాల్ పుష్పలత, వార్డు సభ్యులు కలాల్ అంజయ్య గౌడ్, బుర్ర సురేష్, ఎస్ఎంసి చైర్మన్ బేగరి నర్సింలు, బిఆర్ఎస్ నాయకులు తుడుం రాజు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి

మురికి కాలువలను పరిశీలిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

నాగల్‌గిద్ద, జూలై 15, ప్రభాతవార్త: మండలంలోని ఎర్రబోగుడ గ్రామంలో కొనసాగుతున్న మురికి కాలువల నిర్మాణంపనులను శనివారం బిఆర్ఎస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్ గ్రామ సర్పంచ్ రాజులతో పరిశీలించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని కొనియాడారు. దశల వారిగా గ్రామంలో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మచ్చేందర్, వార్డు సభ్యులు తుకారాం, గ్రామస్థులు మాధవరావు పాటిల్, సోఫన్ పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థి భవిష్యరెడ్డి

జహీరాబాద్, జూలై 15, ప్రభాతవార్త: మండలంలోని అల్గోల్ గ్రామంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థి జి భవిష్యరెడ్డి సెంట్రల్ యూనివర్సిటీ ప్రవేశపరీక్షల్లో ప్రతిభ చాటాడు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ న్యూ ఢిల్లీ నిర్వహించిన ప్రవేశ పరీక్షలో 99.69 శాతం మార్కులు సాధించి సత్తాచాటుకున్నాడు. ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థి భవిష్యరెడ్డిని కళాశాల ప్రిన్సిపాల్ కెఎస్ జమీల్, జే రాముల, శ్రీశైలం, ఉపాధ్యాయులు ప్రత